RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక : 235- పేజీలు : 8 - వెల : రూ : 3 - ఆదివారం 21 , జనవరి 2024

తెలంగాణలో మరిన్ని చార్జింగ్ స్టేషన్లు..

# డొమెస్టిక్ సోలార్ ప్లాంట్లకు భారీ రాయితీలు



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో విద్యుత్ వాహనాలకు చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని టీఎస్ రెడ్‌కో అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న సోలార్, విండ్, స్మాల్ హైడ్రో పవర్, చెత్త నుంచి విద్యుత్ తయారీ, నిర్వహిస్తున్న కార్యక్రమాలపై రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి టీఎస్ రెడ్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెట్రోల్ డీజిల్ వాహనాలతో పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంతోపాటు ఇంధన పొదుపు చర్యలను ప్రోత్సహిస్తోంది రాష్ట్ర సర్కార్. ఇటీవల మార్కెట్లోకి వస్తున్న విద్యుత్ వాహనాలకు చార్జింగ్ అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో చార్జింగ్ స్టేషన్లు నెలకొల్పాల్సిన ఆవశ్యకత ఉందని అధికారులకు సూచించారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ కొరత రాకుండా ఉండటానికి సోలార్ విద్యుత్ ను పెద్ద మొత్తంలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జలాశయాలపై సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు చేసుకుని అమలు పరచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సోలార్, విండ్, హైడ్రోజన్, పంప్డ్ స్టోరేజ్ లాంటి టెక్నాలజీ పాలసీలు పెండింగ్‌లో ఉన్న అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో డిప్యూటీ సీఎం చర్చించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో సేకరించిన చెత్త నుంచి కంప్రెస్డ్ బయో గ్యాస్, విద్యుత్ తయారీ పనులు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలపై ఆరా తీశారు. ఖమ్మం వరంగల్ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లలో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు గురించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్‌కు పంపించిన ప్రతిపాదనల గురించి టీఎస్ రెడ్కో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానయ్య డిప్యూటీ సీఎంకు వివరించారు.తెలంగాణ వ్యాప్తంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి గృహ వినియోగదారులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల పై అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ఆదేశాలు ఇచ్చారు. గృహ వినియోగదారులకు ఒక కిలో వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేందుకు 18 వేల రూపాయల రాయితీ ప్రభుత్వం ఇస్తున్నదని చెప్పారు. మూడు కిలో వాట్స్ వరకు 18 వేల రూపాయల చొప్పున సబ్సిడీ ఇస్తామన్నారు. మూడు కిలో వాట్స్ నుంచి పది కిలో వాట్స్ వరకు కిలో వాట్ కు 9వేల రూపాయల చొప్పున ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఈ అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఉపయోగంతో కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. టీఎస్ రెడ్కో సంస్థ నిర్వహణ, బోర్డు కమిటీ, సంస్థ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, సంస్థ సిబ్బంది పని తీరు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆ సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జానయ్య డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు.


## హై లైట్స్

మేమూ రామభక్తులమే.. నిర్మాణం పూర్తయ్యాక అయోధ్య వెళ్తాం: మంత్రి ఉత్తమ్



అయోధ్య – వాస్తవ తెలంగాణ : అయోధ్య రామాలయం ఈనెల 22న ప్రారంభం కానుంది. అయితే ఈ మందిరం ప్రారంభంపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ప్రారంభం రోజు తాము హాజరు కాబోమని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా.. అసలు మీ వైఖరేంటో చెప్పాలని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. తాము రామభక్తులమే అని.. అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తయ్యాక రాములవారిని దర్శించుకుంటానని అన్నారు. మేళ్లచెరువులోని శివాలయాన్ని ఆదివారం దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో అసంపూర్ణంగా ఉన్న రామమందిరంలో దేవతామూర్తుల ప్రాణప్రతిష్ట చేయడం సరైనది కాదని అన్నారు.

## ఏపీలో మొదలైన సర్వే.




**ఇంటింట సామాజిక–ఆర్థిక, కుల గణన**

అమరావతి – వాస్తవ తెలంగాణ : కులగణన ప్రక్రియకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి కుల, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే చేపట్టాలని నిర్ణయించింది. పది రోజుల్లో సర్వే పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రాజకీయ లాభం కోసమే కులగణన అంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుంటే, ప్రజలకు మరింత మెరుగ్గా సంక్షేమం అందించడం కోసమే అంటుంది వైసీపీ ప్రభుత్వం.రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వేను ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న కోటీ 60 లక్షల కుటుంబాల సర్వే చేయనుంది ప్రభుత్వం. దీనికోసం వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చారు అధికారులు. ఎక్కడా వ్యక్తిగత డేటా బయటికి వెళ్లకుండా అత్యంత జాగ్రత్తగా సర్వే చేసేలా ఏర్పాట్లు చేశారు. ఇంటింటి సర్వేలో భాగంగా రెండు దశల్లో మొత్తం ప్రక్రియ జరగనుంది.

## ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్‌గా నియమితులైన వైఎస్ షర్మిల..



ఆదివారం నాడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో షర్మిల రెండు రోజుల రాష్ట్ర పర్యటన షెడ్యూల్ వెల్లడయ్యింది. జనవరి 20, 21 తేదీల్లో ఆమె రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ నెల 20న మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో షర్మిల కడపకు బయలుదేరుతారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ఇడుపులపాయకు సాయంత్రం 4 గంటలకు చేరుకుని, వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించనున్నారు. ఆ రోజు రాత్రి ఆమె అక్కడే బస చేయనున్నారు.పిల్లలకి వారి హద్దులు గురించి ఇలా చెప్పండిమర్నాడు అంటే 21న ఉదయం కడప నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా, ఇటీవలే వైఎస్సార్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన షర్మిల.. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల సమక్షంలో సొంతగూటికి చేరుకున్నారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరిన షర్మిలకు అధిష్టానం కీలక బాధ్యతలను అప్పగించింది.త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసి, పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేలా పీసీపీ పగ్గాలను షర్మిల చేతుల్లో పెట్టింది కాంగ్రెస్ హైకమాండ్. అంతకుముందు ఏపీసీసీ చీఫ్‌గా ఉన్న గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా అధిష్టానం నియమించింది. అలాగే, మేనిఫెస్టోను రూపకల్పనకు ఏఐసీసీ కమిటీని ప్రకటించింది. మొత్తం 11 మంది సభ్యులకు ఇందులో చోటు కల్పించారు.చైర్మన్‌గా కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, సభ్యులుగా మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, పార్టీ సీనియర్ నేత తులసి రెడ్డి, కమలమ్మ, జంగా గౌతమ్, ఉషా నాయుడు, నజీరుద్దీన్, కొరివి వినయ్ కుమార్, డాక్టర్ గంగాధర్, కారుమంచి రమాదేవిలను నియమించారు.రాష్ట్ర విభజన తర్వాత ఇన్నాళ్లు అజ్ఞాతంలోకి వెళ్లిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుస ప్రెస్ మీట్లు పెడుతూ ఎన్నికల రణరంగంలోకి కాంగ్రెస్ పార్టీ కూడా దిగిదంటూ స్టేట్‌మెంట్లు

## చంద్రబాబుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

అమరావతి – వాస్తవ తెలంగాణ :అరకు నియోజకవర్గంలో నిర్వహిస్తోన్న 'రా కదలిరా' బహిరంగసభకు చంద్రబాబు విశాఖ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరారు. కానీ, రూట్ విషయంలో పైలట్ అయోమయానికి గురయ్యారు. ఏటీసీ సూచనలను పైలట్ సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడంతో సమస్య ఏర్పడింది. హెలీకాప్టర్ రాంగ్ రూట్‌లో వెళ్తున్నట్లుగా గుర్తించిన ఏటీసీ వెంటనే పైలట్‌ను అప్రమత్తం చేసింది. దీంతో హెలికాప్టర్‌ను పైలట్ తిరిగి విశాఖకు తీసుకొచ్చారు.మళ్లీ వెనక్కి వచ్చి నిర్దేశించిన మార్గంలో అరకు బయలుదేరిన హెలికాప్టర్.. సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకుంది. ఈ ఘటనతో కొద్దిసేపు ఉత్కంఠ నెలకుంది. హెలికాప్టర్ నడిపిన పైలట్, ఏటీసీ సిబ్బందికి మధ్య సమన్వయలోపం వల్లే ఇలా జరిగింది. శనివారం ఉదయం విశాఖకు విమానంలో చేరుకున్న చంద్రబాబు.. అక్కడ నుంచి అరకు వెళ్లేందుకు హెలికాప్టర్ సిద్ధం చేసుకున్నారు. వాయుమార్గంలో ప్రయాణానికి సమీపంలోని విమానాశ్రయ ఏటీసీ క్లియరెన్స్ తప్పనిసరి.. దీంతో వారిచ్చిన రూట్ మ్యాప్ ప్రకారం అరకు వెళ్లేందుకు హెలికాప్టర్ బయలుదేరింది.కానీ, పైలట్ కొంత గందరగోళానికి గురి కావడంతో నిర్దేశిత మార్గంలో కాకుండా వేరే దారిలో హెలికాప్టర్ ప్రయాణించింది. ఈ విషయాన్ని తక్షణమే గుర్తించిన ఏటీసీ.. పైలట్‌ను హెచ్చరించింది. ఏటీసీ సూచనలతో వెనక్కి మళ్లించిన పైలట్.. తిరిగి సరైన మార్గంలో చాపర్‌ను తీసుకెళ్లారు. విశాఖ మన్యంలో మావోయిస్టుల ప్రాబల్యం, చంద్రబాబు జడ్ ప్లస్ భద్రత ఉన్న నేత కావడంతో హెలికాప్టర్ దారి తప్పిందని తెలియడంతో అధికారులు ఆందోళనకు గురయ్యారు. అయితే కాసేపటికే మళ్లీ సరైన దారిలోకి రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.




## నిరుద్యోగులకు ఆర్టీసీ శుభవార్త

మొత్తం 150 ఖాళీలను భర్తీ

రాత పరీక్ష, ఇంటర్వ్యూ లేకుండానే ఉద్యోగం




హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :తెలంగాణ ఆర్టీసీ నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న డిపోల్లో ఉన్న అప్రెంటిస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం మూడేళ్ల కాల వ్యవధికోసం ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల్లో ఉన్న అప్రెంటిస్ పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఏయే రీజియన్స్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయి.? ఎవరు అర్హులు.? ఎలా దరఖాస్తు చేసుకోవాలి.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

నోటిఫికేషన్‌లో భాగంగా మొత్తం 150 ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటిలో హైదరాబాద్ రీజియన్ (26), సికింద్రాబాద్ రీజియన్ (18), మహబూబ్ నగర్ రీజియన్ (14), మెదక్ రీజియన్ (12), నల్గొండ రీజియన్ (12), రంగారెడ్డి రీజియన్ (12), ఆదిలాబాద్ రీజియన్ (09), కరీంనగర్ రీజియన్ (15), ఖమ్మం రీజియన్ (09), నిజామాబాద్ రీజియన్ (09), వరంగల్ రీజియన్ (14) ఖాళీలు ఉన్నాయి. నాన్ ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న ఖాళీలకు బీకామ్, బీఎస్సీ, బీఏ, బీబీఏ, బీసీఏ పూర్తి చేసి ఉండాలి.

ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్..

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. శిక్షణ వ్యవధి మూడేళ్లుగా ఉంటుంది. మొదటి, రెండు, మూడు సంవత్సరాలకు వరుసగా నెలకు రూ.15000, రూ.16000, రూ.17000 స్టైఫండ్ చెల్లిస్తారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీగా ఫిబ్రవరి 16వ తేదీని నిర్ణయించారు. టీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునే ముందు %షషష.అఫ్ం.వసబఎఫ్అశీఅ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో అభ్యర్థులు వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం టీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్ సందర్శించమని అధికారులు తెలిపారు.

RNI NO:TELTEL/2022/81794

వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER

అందరు బాగుండాలి
అందులో మనం ఉండాలి



# ఉప్పల్ సీఐగా ఎలక్షన్ రెడ్డి పదవి బాధ్యతల స్వీకరణ




ఉప్పల్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా (ఎస్. హెచ్. ఓ) గా ఎన్. ఎలక్షన్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేసిన ఆయన ఉప్పల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సీఐ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో తన వంతు కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో గతంలో తాను ఎస్ఐగా పని చేశారని ఉప్పల్ సర్కిల్ గురించి అవగాహన ఉందని వెల్లడించారు. పోలీసు ఉన్నతాధికారులు, ప్రజల సహకారంతో ముందుకు సాగుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలోని పెండింగ్ పనులను పూర్తి చేయాలి

## ఎజిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు .ఉప్పల్ నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్ పేట్ బండబావి గ్రౌండ్ అభివృద్ధిలో భాగంగా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ , హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని కాలనీలకు బాక్స్ డ్రెయిన్ మంజూరు చేయాలని , చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీ, బహ్వాన్ కాలనీ స్టాంమ్ వాటర్ డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ ను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, బి ఆర్ ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ , గంధం నాగేశ్వర్

# దేశానికి రాహుల్‌గాంధీ లాంటి ప్రధాని అవసరం - ఉప్పల్ నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్







ఉప్పల్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):మన దేశానికి రాహుల్‌గాంధీ లాంటి ప్రధాని అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాలలో కాంగ్రెస్ ఎంపీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో పరిస్థితులు మారాలంటే రాహుల్‌గాంధీ లాంటి నేతనే ప్రధాని కావాలన్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలువురు నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్రంలో మెజారిటీ పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ పార్టీగా మనం సొంతం చేసుకోవాలని సూచించారు. అందులో మల్కాజిగిరి కూడా చాలా ప్రధానమైన స్థానంగా గుర్తు చేశారు. మరోసారి మల్కాజిగిరి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు అందరూ ఇప్పటి నుంచే కష్టపడి పని చేయాలన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి - చాక్లెట్ స్కూల్ 10 వ వార్షికోత్సవం







## సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉంచారు.శనివారం ఎర్ర లలిత గార్డెన్ కాప్రా లో జరిగిన చాక్లెట్ స్కూల్ 10 వ వార్షికోత్సవం లో ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నవీన్ గౌడ్,శ్రీకాంత్ , స్కూల్ ప్రిన్సిపాల్ మౌనిక , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మహిళా నేత అంజలిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చిలుకా నగర్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):ఊపిరితిత్తుల సమస్యతో నాచారం ప్రసాద్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నా చిలుకా నగర్ డివిజన్ కి చెందిన మహిళా నాయకురాలు చెన్నోజ్వల అంజలి ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాస శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

## -చిల్కానగర్ డివిజన్ నాయకులతో పరమేశ్వర్ రెడ్డి





చిలుకానగర్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):మల్కాజ్ గిరి పార్లమెంట్ గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్ గిరి గడ్డ కాంగ్రెస్ అడ్డా అన్నారు. రానున్న పార్లమె%శీ%ట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్? నియోజకవర్గ గడ్డ మీద కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రియతమ నేత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పార్లమెంటుకు పంపించిన గడ్డ ఇదేనన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డా అన్నారు. చిల్కానగర్ డివిజన్ బీరప్పగడ్డ లో పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఇందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఇదే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి రూ. 10 కోట్ల నిధులను కేటాయించినట్టు గుర్తు చేశారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులకు సమస్యలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రగుపతి రెడ్డి , ఆగం రెడ్డి, ఏ బ్లాక్ మహిల అధ్యక్షురాలు అమరేశ్వరి, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, ఏ బ్లాక్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల అమర్, చిల్కనగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె రమేష్ గౌడ్, మంచాల రఘు, ఉపాధ్యక్షులు ఎడ్ల అంజయ్య గండికోట గణేష్, మహిళా అధ్యక్షురాలు సుశీల ,డివిజన్ ఎస్ సి సెల్ అధ్యక్షులు శ్రీరాములు , ప్రధాన కార్యదర్శి తూర్పాటి జంగయ్య,కోశాధికారి శ్రావణ్ కుమార్, డివిజన్ మైనారిట్టి అధ్యక్షులు మొయినుద్దీన్ , బొట్టు రాజేశ్, , రాము గౌడ్, ములకలపల్లి రాజేశ్, సిహెచ్ రాజేశ్, టైలర్ శ్రీనివాస్,జగదీష్,నాగరాజు,రాజేశ్, సోను గౌడ్,సుబ్బ రావు,పిట్టల సాయిలు, నందిగామ గీత,ఫణి,హాసన్,అల్తాఫ్,ప్రేమలత,బండారి జ్యోతి,భాగ్యలక్ష్మి,సునీత,భాస్కర్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సత్యం, కాశీమ్,పాలతి రమేష్,సుదర్శన్,జెర్రిపోతుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 22 న హబ్సిగూడలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

హబ్సిగూడ, జనవరి 20 (వాస్తవ తెలంగాణ): ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ సర్కిల్ నాలుగు డివిజన్ల పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హబ్సిగూడలోని స్ట్రీట్ నెంబర్ -8లో క్యాంపు కార్యాలయాన్ని ఈ నెల 22వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. వారంలో రెండు రోజులపాటు ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతపూర్, హబ్సిగూడ, చిల్కానగర్ డివిజన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కరించేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. అధికారులు కూడా అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్ల పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం హబ్సిగూడ లో ప్రారంభించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాలను స్వీకరించి సమస్యలను పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెల్లడించారు.



# పెట్రోలియం సంస్థల ప్రతినిధులు, మల్కాజ్ గిరి జోన్ పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం

## -మల్కాజిగిరి జోన్ డిసిపి పద్మజ నేతృత్వంలో





ఉప్పల్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):రాచకొండ కమిషనరేట్ ఉప్పల్ ట్రాఫిక్ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ పెట్రోలియం సంస్థల ప్రతినిధులు , మల్కాజిరి జోన్ పోలీసు అధికారుల సమన్వయ సమావేశం మల్కాజిగిరి జోన్ డి.సి.పి పద్మజ నేతృత్వంలో శనివారం జరిగింది . ఈ సమావేశంలో రాబోయే రోజుల్లో ఎటువంటి ఆయిల్,గ్యాస్ కొరత రాకుండా చూడడానికి,డ్రైవర్ల కార్మికుల సమస్యల పరిష్కారం తో పాటు వారి సమన్వయంతో ఇబ్బందులు లేకుండా చేయడానికి అవసరమైన సూచనలు చేశారు. ఆయిల్ ట్యాంకర్ నుంచి ఆయిల్ దొంగతనం చేసే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.పి.సి.ఎల్,ఐ.పి.సి.ఎల్, బి.పి.సి.ఎల్ మరియు జి.ఏ.ఐ.యల్ లకు చెందిన ప్రతినిధులు, అదనపు డిసిపి వెంకటరమణ, ఏసిపి కుషాయిగూడ యస్.రవీందర్,ఏ.సి.పి మల్కాజిగిరి సిహెచ్. చంద్ర శేఖర్, ఘట్ కేసర్, మేడిపల్లి, చర్లపల్లి నాచారం ఇన్స్ పెక్టర్ లు పాల్గొన్నారు.

# 10 లక్షల శ్రీరామ నామం.. రాసి భక్తిని చాటుకున్న భక్తుడు - దేగల వెంకటేశ్వర్లు



రామంతపూర్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):హిందువులందరికీ శ్రీరాముడు ఆరాధ్య దైవం. అయితే తమ భక్తి తత్వాన్ని ఒక్కొక్కరు ఒక్కో విధంగా చాటుకుంటారు. రామకోటి రాయడం, శ్రీరామా నామంతో సీతారాముల చిత్రాలను ఒకరు ముగ్గుగా వేస్తే మరొకరు పెన్నుతో రాస్తుంటారు. ఇంకొకరు వస్త్రాలపై కుడుతుంటారు. ఇలా తమ భక్తిని పరిపరివిధాలుగా ప్రదర్శిస్తుంటారు. అలాంటి కోవకు చెందిన రామంతపూర్ కు చెందిన దేగల వెంకటేశ్వర్లు అనే ఒక భక్తుడు శ్రీరామ నామాన్ని నిత్యం భక్తిశ్రద్ధలతో రాస్తూ తన భక్తితత్పరతను తెలియజేస్తున్నాడు. అయోధ్యలో శ్రీ రామ మందిరం శంకుస్థాపన జరిగిన నాటి నుండి మందిరం పూర్తయ్య వరకు 10 లక్షలు శ్రీరామ నామమును రాయాలని సంకల్పంతో మొదలుపెట్టిన శ్రీరామ నామమును నాటినుండి రాస్తూ ఇప్పటికి పది లక్షల శ్రీరామ నామాలను రాశారు , తన లక్ష్యం కోటి శ్రీరామ నామములు రాయాలని భక్తుడు దేగల వెంకటేశ్వర్లు తెలియజేశాడు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.

## వెంపా.దుర్గారావు..



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ :చింతలపూడి నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా వెంపా. దుర్గారావు అనే వ్యక్తి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్నట్లు చింతలపూడి లో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూచింతలపూడి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించడానికి ఏ స్వార్థము లేకుండా రాజకీయాల్లోకి వచ్చాను నన్ను చింతలపూడి నియోజకవర్గ ప్రజలు ఎన్నికలలో గెలిపించాలని కోరారు. 1951 సంవత్సరంలో చింతలపూడి నియోజకవర్గం ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు సరిహద్దు ప్రాంతాలైన జంగారెడ్డిగూడెం, సత్తుపల్లి, అశ్వరావుపేట, వంటి ప్రాంతాలు అభివృద్ధికి నోచుకున్నాయి. కానీ చింతలపూడి కి ఏమాత్రం అభివృద్ధి లేదు , బయట నుండి వచ్చి ఎన్నికల్లో గెలుపొంది మరల వెళ్ళిపోతున్నారు తప్ప, స్థానికంగా గెలిచి ఇక్కడ అభివృద్ధి చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదని, నేను స్థానిక వ్యక్తిని కాబట్టి నన్ను గెలిపిస్తే నేను స్థానికంగా ఉండి చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గానికి మూలమైన చింతలపూడి కి ఏం కావాలో నాకు తెలుసు. ప్రస్తుతం చింతలపూడి నగర పంచాయతీకి బస్ డిపో మరియు లింగపాలెం, ధర్మాజీగూడెం, కామవరపుకోట, సెంటర్ లైటింగ్, చింతలపూడి పాత బస్టాండ్ సమీపంలో ప్రయాణికులకు మరుగుదొడ్లు, మూత్రశాల తదితర అంశాలు ముఖ్యమైన అభివృద్ధి పనులు చేయడానికి ప్రణాళికలు సిద్ధంగా చేసుకున్నానని నన్ను ప్రజలు దీవిస్తే నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గంలో పలు ప్రాంతాలు కనీస రహదారి మరమ్మత్తులకు నోచుకోలేదు యుద్ధ ప్రాతిపదికన వాటిని నిర్మించడానికి కృషి చేస్తానని అన్నారు.నాకు ఏ పార్టీతో సంబంధం లేదు అన్ని పార్టీలకు సంబంధించిన పెద్దలతో యువతతో మమేకమై వాళ్ళ అభిప్రాయాలను సేకరించి ఒక నిర్ణయానికి రావడం జరిగింది అన్నారు.మన ఊరు మన ప్రగతి అనే నినాదంతో ముందుకు సాగుతున్న యువకులు వెంపా దుర్గారావు మీడియాకు తెలిపారు.

# కళ్యాణపురి సీసీ రోడ్డు పనులను అధికారులతో పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



చిలుకానగర్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):చిలుకా నగర్ డివిజన్లోని కళ్యాణ్ పురి కాలనీలో 80 లక్షల వ్యయంతో వేసిన సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ బస్తీలలో కాలనీలలో సీవరేజ్ , స్టామ్ వాటర్ డ్రైన్ పైపులైన్ల పనులు పూర్తయిన ప్రాంతాల్లో ప్రణాళిక బద్దం గా నూతన సీసీ రోడ్లు వేయిస్తున్నమని అన్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసి ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీ ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. వేసిన సీసీ రోడ్డుకు నిర్దేశించిన సమయానుసారం క్యూరింగ్ చేయాలని, అదేవిధంగా రోడ్డు ఇరువైపులా మట్టి నింపి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కాంట్రాక్టర్ ని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో నూతన సీసీ రోడ్లు వేయించినందుకు కళ్యాణపురి కాలనీ అధ్యక్షులు శివరామరాజు, వికాస్ , శశి వారి కార్యవర్గం కార్పొరేటర్ గీత ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, బాలు, శ్యామ్ కళ్యాణపురి కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన జేసీ ఆర్ కూర్మనాథ్.



నెల్లూరు, జనవరి 20 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)బీసెల్ ఫోన్లు మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపే వాహనదారులపై తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్ లోని యస్.ఆర్.శంకరన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుటుంబంలో ఏ వ్యక్తి అయినా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని, వాహనాలను నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటిస్తూ తమ ప్రాణాలకు ప్రమాదం సంభవించకుండా చూసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా తాగి వాహనాలను నడపడం ప్రమాదకరమని, హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతీయ భద్రత అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేసి వారి, విధి నిర్వహణలో అలక్ష్యం వహించరాదన్నారు. భారతదేశంలో ప్రమాదాల బారినపడి మరణించే వారి సంఖ్య ప్రతి సంవత్సరం ఎక్కువగా నమోదు అవుతుండడంతో, ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం, నేషనల్ హైవే అధా రిటీ వారు రోడ్డు భద్రతా వారోత్సవాలను రోడ్డు మాసోత్సవాలుగా మార్చి, ప్రజలలో అవగాహన పెంపొందించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వరకు నెలరోజులపాటు ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు రహదారి భద్రత శాఖ ద్వారా చర్యలు చేపడతారన్నారు.జిల్లా ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చందర్ మాట్లాడుతూ, ఈ నెలరోజులపాటు లారీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, వాహనాలను నడపడంలో అవగాహన పెంపొందిస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో ని విద్యార్థులకు వాహనాలను నడపడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించడంతోపాటు, వివిధ రకాలైన వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో వాహన ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తమ శాఖ ద్వారా కృషి చేస్తామని ఆయన తెలిపారు, తొలుత జాతీయ రహదారి మసోత్సవాల్లో భాగంగా వివిధ కరపత్రాలను, పోస్టర్లను, బ్యానర్లను జాయింట్ కలెక్టర్, అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి. ఏవిఆర్పిబి ప్రసాద్, డిఎస్పీఅబ్దుల్ సుభాన్, సిటీ ప్లానింగ్ అధికారి దేవి కుమారి , ఇన్చార్జ్ ఆర్టిఓ మురళి, ఆర్టీసి ఆర్ఎం శేషయ్య, డిఐఓసి సురేష్ బాబు ఎన్ హెచ్ఎఐ అధికారి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పంచలోహర్ నూతన విగ్రహాల ప్రతిష్టాపన

### -హనుమాన్ దేవాలయం నుండి ఊరేగింపుతో పల్లకి సేవ



చిలుకానగర్, జనవరి 20 ( వాస్తవ తెలంగాణ ):రామజన్మ స్థల,అయోధ్యలో శ్రీ సీతా,బాలరామ,లక్ష్మణ హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఈనెల 22వ తేదీ సోమవారం ఉదయం 9-45 నిమిషాలకు చిలుకా నగర్ గుట్టపై వెలిసి ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం లో పంచలోహా నూతన విగ్రహాలు, స్థాపన చేసుకొనుటకు, చిలుకానగర్ చౌరస్తా రోడ్డు హనుమాన్ దేవాలయ%శీ% దగ్గర నుంచి ఊరేగింపుతో పల్లకి సేవా కార్యక్రమము, దేవాలయం వద్ద పంచామృత మహా స్నానం అలంకరణ, తులసిదళ,లక్ష పుష్పార్చన, మరియు కళ్యాణ మహొూత్సవము, మంగళహారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ,,అతి వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు, వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లూరి రాజయ్య చారి, సభ్యులు మురం చిట్టి మల్లీశ్వరి, అర్చకులు వెంకటరమణ శర్మ, కన్నయ్య పంతులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఒక్కరు శ్రీ సీతారామచంద్ర స్వామి అనుగ్రహం పొందవలసిందిగా కోరారు.

# గడప దాటకుండా సంక్షేమ పథకాలు





### వల్లూరు గ్రామపంచాయతీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు 28.30 కోట్లు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు/ ముత్తుకూరు, జనవరి 20 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)బీ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ, గడప దాటకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం ఉదయం ముత్తుకూరు మండలం వల్లూరు పంచాయతీ పరిధిలోని రామాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. నూతనంగా రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. రూ. 1.95 కోట్లతో జల్ జీవన్ మిషన్ ఇంటింటికి కొళాయి తాగునీటి పథకం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో వల్లూరు గ్రామపంచాయతీలో ఇప్పటివరకు అభివృద్ధి పనులకు రూ. 13 కోట్లు, సంక్షేమ పథకాలకు రూ. 15.30 కోట్లు మొత్తం రూ. 28.30 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దఎత్తున పింఛన్లను వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుస్తూ, ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేలు పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. భారత దేశంలో పింఛన్ల పంపిణీలో ఏ రాష్ట్రాలు కూడా మన దరిదాపుల్లో లేవని చెప్పారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఎవరి ప్రమేయం లేకుండా, సచివాలయాల ద్వారా పారదర్శకంగా ఏడాదికి రెండుసార్లు నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల పింఛన్లకు రూ 3 వేల నుంచి రూ పదివేల వరకు అందిస్తూ, ప్రతినెలా రాష్ట్ర వ్యాప్తంగా 66,08,225 మంది లబ్ధిదారులకు రూ 1959.38 కోట్లు పింఛన్లకు కేటాయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసి రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రిగా దక్కిందని చెప్పారు. జనవరి 23న వైయస్సార్ ఆసరా నాలుగో విడత, ఫిబ్రవరిలో వైయస్సార్ చేయూత నాలుగో విడత నిధులను ముఖ్యమంత్రి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారని చెప్పారు. రైతు భరోసానిధులను ఐదు విడుదలగా రూ. 67500 రైతుల ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. చెప్పిన మాటలు చెప్పినట్టు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు తోడుగా ఉ ఒండండి అని ధైర్యంగా అడిగిన ముఖ్యమంత్రులు కూడా దేశ చరిత్రలో ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని మంత్రి చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సకాలంలో సమకూరుస్తూ, పెద్దఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సచివాలయ భవన నిర్మాణానికి స్థలాన్ని ఉచితంగా అందజేసిన దాత దివంగత విజయ్ భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు నీరజ, వీణ, అమర్నాథ్ ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నూతనంగా ఎంపికైన వాలంటీర్లకు ధ్రువీకరణ పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండరం సుగుణమ్మ, జడ్పిటిసి వెంకటరమణయ్య, తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై సీఎం చొరవ చూపాలి :డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్



పాలకుర్తి,జనవరి 20(వాస్తవ తెలంగాణ):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి పది సంవత్సరాలుగా గత ప్రభుత్వ హయాంలో పరిష్కరించబడని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను ఈ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని జనగామ జిల్లా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎండి షరీఫ్ కోరారు. 2024 సంవత్సరానికి సంబంధించిన డి. టి .ఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ జడ్పీహెచ్ఎస్ గూడూరు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు , జిల్లా మండల కమిటీ బాధ్యులు సీనియర్ కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల అధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన విద్యారంగాన్ని గాడిలో పెట్టి ఎఫ్.ఎల్.ఎన్, ఉన్నతి లాంటి కార్యక్రమాలను సమీక్షించి, విద్యారంగాన్ని కాపాడి, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టి కొత్త డీఎస్సీ నిర్వహించాలని అలాగే పెండింగ్లో ఉన్న మూడు డిఏలు వివిధ పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో డి.టి.ఎఫ్ మండల బాధ్యులు పి.కమలాకర్ రెడ్డి,డి. సూర్య ప్రకాష్,ఎం.శ్రీనివాస్, ఏ. శ్రీకాంత్, సంఘ సీనియర్ సభ్యులు ఎం వెంకటేశ్వర్లు, సదానందం, రమేష్, మధుకర్ మరియు గూడూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి

బోడుప్పల్ (వాస్తవ తెలంగాణ) అయోధ్య సీతారామచంద్ర స్వామి వారి ప్రతిష్ట వేడుకలో భాగంగా శనివారం వెస్ట్ బీమ్ రెడ్డి నగర్, అభయాంజనేయ స్వామి వారి దేవాలయము నందు శ్రీ రామచంద్ర స్వామి వారి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ వేడుకలలోపనులు బుచ్చిరెడ్డి మల్లారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి

## : తెలంగాణ నిరుద్యోగ జేఏసి రాష్ట్ర నాయకులు సుధాకర్



పాలకుర్తి జనవరి 20(వాస్తవ తెలంగాణ): వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు చివరి తేదీ సమీపిస్తునందున ఓటు హక్కు ఉన్న పట్టభద్రులు మరలా ఓటు హక్కు ఫ్రెష్ గా చేసుకోనే విధంగా,, వీరితో పాటు కొత్త పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునే విధంగా పాలకుర్తి మండలంలోని ఊరూరా సర్పంచ్లు, అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పట్టభద్రుడికి ఫారం 18 ఇవ్వాలని కోరూతూ తెలంగాణ రక్షణ వేదిక, తెలంగాణ నిరుద్యోగ జేఏసి రాష్ట్ర నాయకులు డా.మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల తహసీల్దార్ తీరందాసు వెంకటేశ్వర్లు ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డా.మేడారపు సుధాకర్, గిలకత్తుల.సోమశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ మరియు ఉద్యోగులు, నిరుద్యోగులు ఆన్లైన్ లో అప్లై చేసిన అనంతరం వారిని తహసిల్దార్ కార్యాలయానికి డిగ్రీ ఓర్జినల్ సర్టిఫికెట్ తీసుకొని రమ్మంటున్నారని, పై చదువులు అవసరాల నిమిత్తం పట్టభద్రుల దగ్గర ఉండకపోవచ్చని, దానికి బదులు వేరే ఏదైనా గుర్తింపు కార్డ్ ను పరిగణలోకి తీసుకోవాలని కోరారు., ఓటు నమోదు అవగాహన కొరకు ముఖ్య కూడలిలో ప్లెక్సీలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ లెవెల్ ఆఫీసర్లను గుర్తింపు కార్డులను వేరిపై చేయడానికి గ్రామాల్లోకి పంపాలని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ తీరందాసు వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం అశోక్, కమ్మగాని వెంకటేశ్వర్లు, కోడెంసాయిరాం, అరుణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# దూలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెలి



పాలకుర్తి,జనవరి 20(వాస్తవ తెలంగాణ):జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతాపురం గ్రామానికి చెందిన, మండల నవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ గుగులోతు దేవోజి తల్లి దూలమ్మ ఇటీవల అకస్మాత్తుగా మరణించింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నేడు వారి ఇంటికి వెళ్లి దూలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుమారులు రాములు, మనుమడు రమేష్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల నాయకులు గ్రామస్తులు తదితరులున్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత - ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

## 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ



ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి)బీవాహనచోదకులు రోడ్లపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్ ను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వాహన చోదకులు వాహనాలను నడిపే సమయంలో తమ కుటుంబాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. రహదారి భద్రతకు సంబంధించి జాగ్రత్తలతో కూడిన ప్రతిజ్ఞను ప్రతి ఒక్కరూ జ్ఞాపకం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, వాహనాలను నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లవద్దని, ద్విచక్ర వాహనచోదకులు వాహనం నడిపే సమయంలో హెల్మట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. రవాణా శాఖ అధికారులు ఈ 20 తేది నుండి ఫిబ్రవరి 19వ తేది వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తారని, అధికారుల సూచనలు ప్రతి ఒక్కరూ పాటించి జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఆయన వెంట కూనం సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు ఎంవీ రాములు ఉన్నారు.

# నెల్లూరులో రసాబసగా మారిన అంగన్వాడీల నిరసన





నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)బీ నెల్లూరులోని విఆర్సి సెంటర్లు రాస్తారోకో నిర్వహించిన అంగన్వాడీ ఉద్యోగులు దీంతో భారీగా స్తంభించిన ట్రాఫిక్,ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రయత్నించిన అంగన్వాడీ లు, పోలీసులు అంగన్వాడీ ఉద్యోగుల మధ్య తోపులాట అనేకమందికి గాయాలుతగిలాయిఅంగన్వాడి వర్కర్స్ చేపట్టిన నిరసన 40 రోజుకిచేరుకుంది...అంగన్వాడి ఉద్యోగులు నెల్లూరులోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి విఆర్సి సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి వీఆర్సి సెంటర్ నందు రాస్తారోకో చేపట్టారు, మూడు గంటలసేపు ట్రాఫిక్ స్తంభించింది,దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు,ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ మధ్య తీవ్ర వాగ్వివాదం చెలరేగి పోలీసులకి అంగన్వాడీ వర్కర్స్ మధ్య తోపులాటలు జరిగాయి పోలీసులు సిఐటియు నాయకులను అంగన్వాడి కార్యకర్తలను బలవంతంగా ఈడ్చుకెళ్లి అరెస్టు చేశారు కొంతసేపు అంగన్వాడీ వర్కర్ పోలీస్ వాహనాన్ని అడ్డుకొని నిరసన తెలిపారు ..

# గౌతముడి సంకల్పం... విక్రముడి ఆశయం

## నాలుగు మండలాల ప్రజలకు ఉపయోగం







రామస్వామిపల్లి-నల్లగొండ్ల రోడ్డు, బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణానికి శంఖుస్థాపన... ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)ఆ గ్రామాలకు బొగ్గేరుపై కాజ్ వే, శాశ్వత రోడ్డు నిర్మాణం మొన్నటి వరకు కల.... దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సంకల్పంతో నిన్నటి వరకు సాగింది. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆశయ సాధనతో నేడు అది సాకారమైంది. ఆయా గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా కలలు కన్న కాజ్ వే, రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం శంఖుస్థాపన చేయనుండడంతో వారు ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.

52 సంవత్సరాల ఆత్మకూరు నియోజకవర్గ చరిత్రలో 17 సార్లు ఎన్నికలు జరిగినప్పటికి ప్రతి సారి ఆయా గ్రామాల ప్రజల కోరిక తమ గ్రామాలకు రోడ్డు నిర్మాణం. తమ గ్రామాల నడుమ బొగ్గేరు ఉండడంతో ఊరికి వెళ్లి రావాలంటే పడే వర్ణణాతీతమని, పరిష్కరించాలని ప్రజాప్రతినిధులందరి దృష్టికి తీసుకొచ్చారు. 2019లో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తమ గ్రామ సమస్యలను ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి అయిన గౌతమ్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో గ్రామస్తుల సమస్య తీవ్రతను గురించి పూర్తి వివరాలు సేకరించారు. నాలుగు మండలాల్లోని 40 గ్రామాల ప్రజలకు ఉపయోగపడే ఈ రోడ్డు నిర్మాణం చేపడితే ప్రజలతో పాటు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని గ్రహించి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి కార్యాచరణకు సైతం పూనుకున్నారు. 2021లో ఆయన హఠాన్మరణం చెందడంతో ఆయన స్థానంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన విక్రమ్ రెడ్డి అన్న గౌతమ్ రెడ్డి ఆ గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామిని నెరవేర్చే లక్ష్యంతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆ గ్రామాల ప్రజల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ రోడ్డు విషయమై ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను వివరించి బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణానికి, రోడ్డు నిర్మాణానికి రూ. 9.33 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఆత్మకూరు మండలం రామస్వామిపల్లి నుండి వింజమూరు మండలం నల్లగొండ్ల వరకు నాలుగు మండలాలను కలుపుతూ రూ. 9.33 కోట్ల వ్యయంతో రామస్వామపల్లి-నల్లగొండ్ల రోడ్ల నిర్మాణానికి, బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణానికి నిధులు మంజూరై టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేశారు. పీయంజీఎస్ వై మూడో దశలో భాగంగా ఆత్మకూరు మండలం రామస్వామపల్లి నుండి బంట్లపల్లి మీదుగా మర్రిపాడు మండలం ఖాన్ సాహెబ్ పేట, డీసీపల్లి, ఆత్మకూరు మండలం వెన్నవాడ, గండ్లవీడు, వింజమూరు మండలం నల్లగొండ్ల వరకు తారు, సిమెంటు రోడ్లన నిర్మాణం చేపట్టనున్నారు. అందులో భాగంగానే వెన్నవాడ-గండ్లవీడు మధ్యన బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణంతో పాటు రెండు కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్డు నిర్మాణం కూడా చేపట్టనున్నారు. రామస్వామిపల్లి నుంచి డీసీపల్లి వరకు 7 కిలోమీటర్లు, గండ్లవీడు నుండి నల్లగొండ్ల వరకు 3 కిలోమీటర్ల మేర తారురోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఆదివారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేతుల మీదుగా గండ్లవీడు గ్రామంలో శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గండ్లవేడు వద్ద ఎమ్మెల్యే మేకపాటి ఆవిష్కరించనున్న ఫైలాన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అంతేకాక కార్యక్రమానికి హాజరయ్యే నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక ప్రజాప్రతినిధి ఆశయానికి ప్రణాళికతో కూడిన కార్యాచరణ తోడైతే ఫలితాలు ప్రజల కోరికలు సిద్దించే విధంగా వస్తాయని, అది మా మేకపాటి విక్రమ్ రెడ్డితో సాధ్యమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు మేకపాటి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.....

# ఎమ్మెల్యే ప్రసన్న మహా రుద్రాభిషేకం యజ్ఞంలో పాల్గొన్న కొండ్రెడ్డి

## ఎంపీ ఆదాల ఆదేశాలతో మహాయజ్ఞంకు హాజరైన రంగారెడ్డి..



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)బీరాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధిరోహించాలని కోవూరు నియోజకవర్గంలోని నార్త్ రాజుపాలెంలో ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న నారికేళ సహిత పాదరస లింగేశ్వర మహా రుద్రాభిషేకం మహాయజ్ఞం కార్యక్రమానికి నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శనివారం హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధిరోహించాలని ఆకాంక్షిస్తూ కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నార్త్ రాజుపాలెంలో చేపట్టిన నారికేళ సహిత పాదరస లింగేశ్వర మహా రుద్రాభిషేకంలో నెల్లూరు ఎంపీ, రూరల్ ఇన్ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘన విజయం సాధించాలని, కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలలో వైస్సార్సీపీ ఎమ్మెల్యేలుగా నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డిలులి ఘన విజయం సాధించాలని, అదేవిధంగా నెల్లూరు పార్లమెంటు స్థానం, జిల్లాలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో వైఎస్ఆర్సిపి తరఫున పోటీ చేయుచున్న అభ్యర్థులందరూ మంచి మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూలి ఈ సందర్భంగా యజ్ఞంలో పాల్గొన్న విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దేవునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ లినారికేళ సహిత పాదరస లింగేశ్వర మహా రుద్రాభిషేకం యజ్ఞం చేస్తున్న కొవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అభినందించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైస్సార్సీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# సమతా సంకల్ప బాంధవుడు అంబేద్కర్ అంటూ కార్యక్రమం నిర్వహించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్





ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సునీత.ఆలూరు నియోజకవర్గం జనవరి 20 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కార్యదర్శిగా సునీత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణను ఆయన స్వగ్రామంలో ఇంటిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ బాక్స్ అందజేశారు. అనంతరం ఆయన అక్కడ నుండి ఆలూరు కు వచ్చి ఇప్పటివరకు పదవిలో కొనసాగుతున్న కార్యదర్శి శాంత కుమార్ నుండి బాధ్యతలు చేపట్టారు. ముందు మార్కెట్ యార్డ్ చైర్మన్ కి విషయం గురించి బాధ్యతలు చేపడుతున్నానని మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ కు తెలియజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'ప్రజలెవరూ జనవరి నెల కరెంట్ బిల్లు కట్టొద్దు'



తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక పిలుపునిచ్చారు. ఈ జనవరి నెల నుంచి ఎవరూ కరెంట్ బిల్లులు కట్టొద్దని సూచించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఉచిత విద్యుత్తు పథకమైన గృహజ్యోతి హామీని నెరవేర్చే వరకూ బిల్లులు కట్టొద్దని చెప్పారు. ఒకవేళ అధికారులు బిల్లులు కట్టాలని ఒత్తిడి చేస్తే.. ముఖ్యమంత్రి మాటలను చూపించాలన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశంలో ప్రసంగించిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. లండన్‌లో బీఆర్ఎస్ పార్టీపై రేవంత్ చేసిన కామెంట్లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# శివపార్వతి కళ్యాణంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి



నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి)బీకోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి శనివారం ఉదయం నిర్వహించిన శివపార్వతి కళ్యాణములో శనివారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి తో పాటు నెల్లూరు మేయర్ స్రవంతి జయవర్ధన్ దంపతులు వీరి చలపతి దంపతులు ప్రసన్న కుమార్ రెడ్డి దంపతులు పాల్గొని కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షస్తూ కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం లో ఉదయం నుంచి పాదరస విగ్నేశ్వర మహా రుద్రాభిషేకం మహా యజ్ఞం ఘనంగా నిర్వహించారు జిల్లా లోని ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటరు దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు కలెక్టర్ గౌతమ్

## హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్,





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ( వాస్తవ తెలంగాణ): జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కూకట్పల్లి జేఎన్టీయూలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరు కానున్నరు. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర ఎన్నికల సంఘం జాయింట్ సి ఇ ఓ సర్ఫరాజ్ అహ్మద్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జి హెచ్ ఎం సి) కమిషనర్ రోనాల్డ్ రోస్, జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు, వసతులను పరిశీలించారు. జేఎన్టీయూ కాలేజీ ఆడిటోరియంలో ఈ నెల 25 న జరిగే గవర్నర్ కార్యక్రమానికి సంబంధించి పూర్తి ఏర్పాట్లను పరిశీలించినారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రసంగించే సమయంలో సభావేదికతో పాటు పాల్గొనే వీఐపీలు కోసం, వసతులను పరిశీలించారు. అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కూకట్పల్లిలోని జేఎన్టీయూలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రానున్నారని తెలిపారు. జిల్లా పరిధిలోని జేఎన్టీయూలో జరిగే కార్యక్రమానికి గవర్నర్ హాజరు కానున్ననేపథ్యంలో ఇప్పటి నుంచే అవసరమైన అన్ని ఏర్పాట్లుపూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చే వారికి సంబంధించి పార్కింగ్ తదితర వివరాల విషయమై పోలీసులకు అవసరమైన సూచనలను కలెక్టర్ గౌతమ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేశ్, ఆర్డీవో శ్యామ్ ప్రకాశ్, పోలీసు అధికారులు, జేఎన్టీయూ అధికారులు ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఉదయగిరి లో పరీక్ష కేంద్రాల వద్ద గుమ్మి కూడిన విద్యార్థులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా నవోదయ విశ్వవిద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశం కోసం జరుగుతున్న పరీక్షలకు ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు గుమి కూడారు ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు పరీక్ష కేంద్రాలలో తమ పరీక్ష గది ఎక్కడ తెలుసుకునేందుకు నోటీసు బోర్డులు ఏర్పాటుచేసిన రోల్ నెంబర్లను పరిశీలించారు



# ఉదయగిరిలో ప్రారంభమైన ప్రధానమంత్రి విశ్వకర్మ నైపుణ్య శిక్షణ తరగతులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి లోని ప్రభుత్వ బిసి వసతి గృహం లో ప్రధానమంత్రి విశ్వకర్మ నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు ఎం ఏ సి ట్రైనర్లు టి సూరిబాబు టి చెంగ య డి జితేంద్ర స్పోక్ పర్సన్ అక్కినేని ప్రకాష్ లు తెలిపారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తాపీ మేస్త్రి పనులు విభాగంలో విశ్వకర్మ వైపు సెట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఐదు రోజులు పాటు శిక్షణ అందించి 15 వేల రూపాయలు విలువగల తాపీ పని సామాగ్రిని అందజేస్తామన్నారు




## కిడ్నీ వ్యాధితో మరణించిన జనసైనికుడు గుడిపాటి హరికృష్ణ

### కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయంలి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని జనసేన పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ ఉదయగిరి మండల పరిధిలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసిన ఉదయగిరి మండల ఉపాధ్యక్షుడు గుడిపాటి హరికృష్ణ కిడ్నీ వ్యాధి వలన మరణించడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి జనసేన పార్టీ తరుపున అండగా నిలబడుతూ జనసేన పార్టీ తరుపున 25 వేల రూపాయిలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించడం జరిగింది. ఉదయగిరి నియోజకవర్గ నాయకులు బోగినేని కాశీరావు గారు 10 వేల రూపాయలు, ఉదయగిరి మండల జనసేన నాయకులు సురేంద్ర రెడ్డి, చింతల శ్రీను, గాదె నరేంద్ర 15 వేల రూపాయలు,ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ నాయకులు భోగినేని కాశీరావు, ఉదయగిరి మండల అధ్యక్షుడు కల్లూరి సురేంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర, సీతారామపురం మండల అధ్యక్షుడు పాలిసెట్టి శ్రీనివాసులు, నెమళ్ళదిన్నె సర్పంచ్ తోకల రామచంద్ర, జనసేన నాయకులు పసుపులేటి తిరుపతయ్య, శ్రీను, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కాకాని తో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఉదయగిరి నాయకులు

### మెట్ట ప్రాంత సమస్యలు పరిష్కరించండి సారు : ఉదయగిరి వైసీపీ నాయకుల వేడుకోలు :


ఉదయగిరి జనవరి20 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని ఉదయగిరి వైసిపి నాయకులు శనివారం కలిసిఆత్మీయ సమావేశం గావించారు. ఈ సందర్భంగా ఉదయగిరి పట్టణ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డితో సమావేశమై రాజకీయ స్థితిగతులపై చర్చించారు. ఉదయగిరిలో వైసీపీ నాయకులకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. తదనంతరం మేకపాటి రాజమోహన్ రెడ్డి నివాసంలో ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డితో సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరగబోవు ఎన్నికలలో అన్ని వర్గాల వారు ఏకమై తన గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. ఉదయగిరి మాజీ మండల అధ్యక్షుడు చేజర్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులో ముగ్గురు ప్రజా ప్రతినిధులను కలుసుకోవడం తమకు సంతృప్తిని ఇచ్చిందని ఉదయగిరి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్,మాజీ సర్పంచ్ అక్కుల్ రెడ్డి, వర్ఫ్ బోర్డ్ డైరెక్టర్ యస్ దాని, వైస్ ఎంపీపీ శీను, ఎస్ దాని, సుభాని తదితరులుపాల్గొన్నారు.



## ప్రశ్నాపత్రాలు మరియు ఓఎంఆర్ షీట్స్ లను జాగ్రత్తగా పాఠశాలల సముదాలకు చేర్చాలి:

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి. :జనవరి 23వ తేదీ నుండి నిర్మాణాత్మక మూల్యాంకనం 3 (ఫార్మేటివ్ అసెస్మెంట్ 3,%ఖీూ%3) పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఈరోజు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి పర్యవేక్షణలో క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్ (%జ=మీం%) క్యూస్షన్ పేపర్ బండిల్స్ మరియు ఓఎంఆర్ షీట్స్ బండిల్స్ ను పాఠశాలల వారీగా గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ చేసి మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయము ఉదయగిరి నందు భద్రపరచడం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జనవరి 22వ తేదీ అనగా సోమవారము ప్రతి ఒక్క %జ=మీ% తమ తమ పాఠశాలల సముదాయాలకు జాగ్రత్తగా క్యూస్షన్ పేపర్స్ మరియు ఓఎంఆర్ షీట్స్ తీసుకువెళ్లి పాఠశాలల సముదాయ చైర్మన్ అయిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలని తెలియజేశారు. ఉదయగిరి మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల సముదాయాల నుండి జనవరి 23వ తేదీ నుండి జరుగు ఎఫ్ఏ 3 పరీక్షలకు సంబంధించి ఏ రోజు పరీక్షకు ఆరోజు పాఠశాలల సముదాల నుండి ప్రశ్న పత్రాలు తీసుకువెళ్లాలని సూచించారు.

## ఉదయగిరిలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష సమావేశం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి లోని స్థానిక శ్రీ శక్తి భవనం నందు శనివారం ఎంపీడీవో డి ఈశ్వరమ్మ ఈఓపి ఆర్ డి ఎన్ మల్లికార్జున్ కలిసి 12 సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు కుల ఘనన సర్వే సమర్థవంతంగా నిర్వహించాలన్నారు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల గ్రామసభ ఈనెల 27న నిర్వహించాలన్నారు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు

## సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

### 40రోజులుగా అంగనవాడిలా సమ్మె.:

### సమస్యలు తీరేంతవరకు సమ్మె కొనసాగిస్తాం

ఉదయగిరి జనవరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : 40రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం తగదని సిఐటియు జిల్లా నాయకులు హెచ్చరించారు. శనివారం ఆయన పుచ్చలపల్లి సుందరయ్య భవనం నందు సిఐటియు కార్యాలయం లో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అంగన్వాడీలు కోరుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. అంగన్వాడీల ఆగ్రహానికి గురికాకుండా మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో ఇదే తరహాలో అంగన్వాడీలు దీక్షలు చేపడితే వారిని తొలగించిన పిమ్మట కోర్టు మొటికాయలు వేసిన సంగతి రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. అంగన్వాడీ చేస్తున్న సమ్మెకు తాము పూర్తిగా మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులుకాకు వెంకటయ్య,కోడె రమణయ్య వెంకటేశ్వర్లుయూనియన్ నాయకురాలు ప్రమీల, ఉదయగిరి, అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.



## శ్రీనివాసరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బొల్లినేని



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని బొంగులు వారి చెరువుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అనంతరాజు శ్రీనివాసరాజు అనారోగ్య సమస్యతో మృతి చెందడం జరిగింది ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు మృతుడు రాజు కుటుంబానికి ప్రాగడ సానుభూతి తెలిపారు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని మృతుడు రాజు కుటుంబానికి ఆ గ్రామ నాయకులు చేతుల మీదుగా కొంత ఆర్థిక సహాయం శుక్రవారం అందించడం జరిగింది

## ఆదివారం రోజు కృష్ణంపల్లి సచివాలయాలు ప్రారంభం




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి.: ఉదయగిరి మండల పరిధిలోని కిష్టం పల్లి పంచాయతీ కృష్ణంపల్లి లో నూతన సచివాలయం 21 1 2024 ఆదివారం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి అభినయ్ రెడ్డి కి స్వాగతం సుస్వాగతం జరుగనున్న కార్యక్రమానికి మండల వైసీపీ జెడ్పిటిసి ఎంపిపి ఎంపిటిసిలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఇట్లు ఉదయగిరి మండలం శకునాలపల్లి పంచాయతీ సర్పంచ్ మీ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి కోరారు

## ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఎవరు .



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : విలక్షణ రాజకీయాలకు వేదికగా మారిన ఉదయగిరి నియోజకవర్గానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఒకనాడు ముఖ్యమంత్రి అభ్యర్థి అయిన బెజవాడ గోపాల్ రెడ్డిని ఓడించింది. అదే తరహాలో ఈ దేశానికి ఒక ఉపరాష్ట్రపతిని సైతం అందించింది. అంతటివిశిష్టత కలిగిన ఉదయగిరి నియోజకవర్గంలో తాజాగా ఏర్పడినరాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని సమన్వయకర్తగా నియమించారు. సమన్వయ కర్తకు ఎలాంటి రాజకీయ అనుభవం లేనప్పటికీ మాజీ ఎం పి రాజమోహన్ రెడ్డి అభ్యర్ధన మేరకు ఆయన తమ్ముడు అయిన రాజగోపాల్ రెడ్డి కి బాధ్యతలు అప్పగించారు. సమన్వయకర్త పార్టీలో అంతర్గత బేధాలు తొలగించి ప్రజలకు, పార్టీకి, కార్యకర్తలకు, నాయకులకు వారధిగా ఉండాల్సిన బాధ్యత అయన పైనే ఉంది.అయితే.... శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి దగ్గర ఉన్న చోటా మండల, గ్రామ స్థాయి నాయకులే సమన్వయకర్తను కూడా ప్రభావితం చేస్తుండడంతో...! సమన్వయకర్త నూతన వ్యక్తి అయినప్పటికీ కథ పాతదే అయింది. సమన్వయకర్త దగ్గర ముఖ్య అనుచరుడిగా (పి ఏ )పనిచేస్తున్న ఇందిరా క్రాంతి పథకం అధికారి శేషారెడ్డి పూర్తి బాధ్యతలు స్వీకరించి ముందుకు నడిపిస్తూ సమన్వయ కర్తతో ప్రజలకు సంబంధం లేకుండా ప్రజలకు సమన్వయ కర్త కు అడ్డు గోడగా ఉండటం ఎంతవరకు సమంజసం అని పలువురు అంటున్నారు.ఎవరు ఫోన్ చేసినాశేషా రెడ్డి మాట్లాడుతూ ఉండటం తో సమన్వయ కర్త ఎవరు? అనే సందేహం ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.సమన్వయకర్త శేషారెడ్డి నా.... లేక మేకపాటి రాజగోపాల్ రెడ్డి నా అంటూ చర్చలు ప్రారంభం అయ్యాయి. సమన్వయకర్త నియామకం జరిగినప్పటి నుంచి సొంత పార్టీలోనే అంతర్గత కలహాలు బయట పడిన ఉదంతాలు కూడా చోటు చేసుకున్నాయి. గ్రామాల్లో ప్రజలకు సమస్యలు వస్తే సమన్వయ కర్తకు ఫోన్ చేస్తే ఆయన ఫోన్ తీయరని ఆయన పి ఏ గా ఉన్న శేషా రెడ్డి మాత్రమే మాట్లాడుతారని కూడా ప్రజలు అంటున్నారు. సమన్వయ కర్తకు ప్రభుత్వం అధికారికంగా పి ఏ ను ఇస్తుందా...? ఇచ్చి ఉంటే సదరు పి ఏ పరిధి ఎంత..?అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.మరోవైపు పోలీస్ కాన్వాయ్ కూడా అనధికారికంగానే జరుగుతుందా...! అంటూ విమర్శలు అంతకంటే ఎక్కువగా వెల్లు వెత్తుతున్నాయి. ఉదయగిరి నియోజకవర్గానికి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అని అందరికీ తెలుసు.. అని కానీ శేషారెడ్డి సమన్వయకర్త కంటే ఎక్కువ పాత్ర పోషిస్తున్నారని.... ఇప్పటికైనా ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేందుకు సమన్వయకర్త ఫోన్ ఎత్తి స్వయంగా మాట్లాడితే సంతోషమని సమన్వయకర్తకు ప్రజలకు మధ్య అడ్డుగోడలు తొలిగిపోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో నియమించిన కన్వీనర్ల లో కొంతమంది పై దృష్టి సారించి వారి సొంత పనులను పక్కనపెట్టి పార్టీ పనులపై దృష్టి పెంచేలా చూడాలని నియోజకవర్గ ప్రజలు సూచిస్తున్నారు.




## ఉదయగిరిలో పంపిణీ సిద్ధమైన క్రీడా కిట్లు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు క్రీడా కిట్లు పంపిణీ సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి తెలిపారు మండలంలోని ప్రభుత్వ ప్రైమరీ ఎలిమెంటరీ హై స్కూల్స్ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం ఆయా పాఠశాలల స్థాయిని బట్టి 17 రకాల క్రీడా వస్తువులు వచ్చాయన్నారు పాఠశాలలు తెలిసిన వెంటనే క్రీడా వస్తువులు పంపిస్తామన్నారు

## జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఆర్టీఓ గూడూరు ఆదినారాయణ

### సీతా రామిరెడ్డికి ఉప రవాణా అధికారిగా పదోన్నతి



గూడూరు, వాస్తవ తెలంగాణ : జిల్లా రవాణా శాఖ అధికారి సీతా రామిరెడ్డికి ఉప రవాణా అధికారిగా పదోన్నతి పొంది విజయవాడ ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ నేపథ్యంలో వారు నేటి శనివారం జిల్లా రవాణా అధికారి తిరుపతి బాధ్యతలను గూడూరు ఆర్టిఓ ఆదినారాయణ రెడ్డి కి అప్పగించి విధుల నుండి విడుదల అయ్యారు. ఆది నారాయణ రెడ్డి గూడూరు ఆర్టిఓ బాధ్యతలతో పాటు జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలో కొనసాగనున్నారు.

## నేడు కృష్ణంపల్లి సచివాలయం ప్రారంభం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని కృష్ణంపల్లి నూతన సచివాలయం ను ప్రారంభిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ముట్టుకొందు నారాయణమ్మ తిరుపతి రెడ్డి శనివారం వారు సంయుక్త ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటలకు రాష్ట్ర ప్రభుత్వ నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మండల జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర జిల్లా మండల నాయకులు పాల్గొనాలని కోరారు. వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు

# స్ట్రీట్ వెండర్ లపై జీహెచ్ఎంసీ వేధింపులు ఆపాలి



## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గం లోని నేరెడ్ మేట్ లోని పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో స్ట్రీట్ వెండర్స్ ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక దుకాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ధర్నా చేపట్టిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్ట్రీట్ వెండర్స్ కి అండగా ఉంటానని పేద ప్రజల జోలికి వస్తే సహించేది లేదని తెలిపారు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, జగదీష్ గౌడ్, ఏ కే మురుగేష్ , జీ కె హనుమంత్ రావు , రావుల మేకల రాము యాదవ్ అంజయ్య బాధిత స్ట్రీట్ వెండర్స్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అలంకరణ వెంకటేశ్వర స్వామి వారు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :అలంకారాలకు నియమం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని ఆనంద్ బాగ్ నివాసుడు శ్రీనివాసుడుకి ఎండు కుడకలతో అలంకరణ గావించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు. శ్రీవారు ఎండు కొబ్బరి కుడకలతో అలంకరించుకొని నేటి శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు మాట్లాడుతూ స్వామివారికి కొబ్బరి చెట్టు నుండి వచ్చిన కొబ్బరి పువ్వులు, కొబ్బరి బోండాలు, కొబ్బరికాయలు, కొబ్బరి నార కాయలు, ఎండు కొబ్బరి కుడకలు వీటన్నిటితో ప్రతి ఒక్కటి తన దరికి చేర్చుకొని అలంకరించుకున్నారు. స్వామివారికి కొబ్బరి ఆకులు మాత్రమే అలంకరణకు మిగిలి ఉన్నాయి. వాటిని కూడా ఏదోరోజు స్వామివారు తెప్పించుకొని అలంకరించుకుంటారని అన్నారు. ఈ మేరకు స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని శ్రీవారి అద్భుత అలంకరణ చూసి తన్మయత్వంతో పొంగిపోయారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకటరమణాచార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్ లు, మాజీ కమిటీ సభ్యులు, శ్రీవారి సేవ భక్తబృందం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క్ కు ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రం



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టి విక్రమార్క ని శనివారం నాడు హైదరాబాద్ ప్రజా భవన్ లో సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రతినిధి బృందం కలిసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య,కామ్రేడ్ కే రాజకుమార్ తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను జివో 22 ప్రకారం చెల్లించాలని, కోలిండియా వేతనాలును అమలు కోసం సింగరేణి యాజమాన్యంకి డైరెక్షన్ ఇవ్వాలని,2022 సంవత్సరంలో 18 రోజుల సమ్మె సందర్భంగా ఆయన అగ్రిమెంట్ లోని పెండింగ్ అంశాలను అమలకు చర్యలు తీసుకోవాలని,కాంట్రాక్ట్ కార్మికులకు లాభాలలో వాటా ఇవ్వాలని, కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారిలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్ ఆలీ,అధ్యక్షులు బుర్ర తిరుపతి,కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, బెల్లంపల్లి రీజనల్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఒక సహాయం అందించిన అసోసియేషన్ సభ్యులు



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గోదావరిఖని ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఎండి షర్ఫుద్దీన్ కు గత పది రోజుల క్రితం ఆక్సిడెంట్ కు గురై చేయి వెనుక గాయం కారణంగా ఆపరేషన్ జరగడం జరిగింది. వారి కుటుంబానికి చేయూతగా వారి నిత్యవసర వస్తువుల కోసం గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇచ్చినటువంటి డబ్బులు?6050/-రూపాయలను ఈరోజు వారి ఇంటిదగ్గర బాధితునికి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, ఉపాధ్యక్షులు తోకటి శ్రీధర్, ప్రచార కార్యదర్శిలు గూడెల్లి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి రెడ్డి శ్యాంప్రసాద్, అసోసియేషన్ సభ్యుడు గడ్డం సామిల్ పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: ఎస్సి వర్గీకరణ పై భారత ప్రధాని నరేంద్రమోదీ నిన్న కమిటీ వేయడాన్ని స్వాగతిస్తూ ఈరోజు బీజేపీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించాము ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ముఖ్య అతిధిగా పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోదీ ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీ వేయడం జరిగిందని ఈనెల 23న ఈకమిటి సమావేశం కానుందని మాదిగ సామాజిక వర్గాల వంటి షేడ్యూల్ కులాల ప్రయోజనాలు కాపాడేందుకు భారత ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని వారి వాటాను సమానంగా పొందేందుకు కృషి చేస్తున్నారని వారు అన్నారు ఎన్నికల హామీలతో పాటు అదనంగా పెదప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు మోదీ ప్రవేశపెట్టరని వారు తెలిపారు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక,సుల్వా లక్ష్మీ నర్సయ్య,జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్,విట్టల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్, జిల్లా కార్యవర్గసభ్యులు కొమిరే లక్ష్మణ్,నాయకులు పంగ రవి,ఇరుగురాల శివ కుమార్,గుండ్రతి మల్లయ్య,బంక రాజేష్,కదాసి శంకర్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గం లో ఓటర్ నమోదుకు స్పెషల్ డ్రైవ్ ప్రారంభం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా, రామగుండం నియోజకవర్గంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జె అరుణశ్రీ ఆదేశాల మేరకు ఈనెల తేదీ ఇరవై , ఇరవై ఒకటి, రెండు రోజులపాటు ప్రత్యేక ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రామగుండం బిఎల్ఓ సూపర్వైజర్ మర్రి శంకర్ స్వామి తెలిపారు. ఈ మేరకు శనివారం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ లోని రావుస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమానికి బిఎల్ఓ మర్రి శంకర్ స్వామి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో బూత్ లెవెల్ అధికారి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి కొత్తగా ఓటర్ నమోదు, ఓటర్ కార్డులో మార్పులు చేర్పుల పై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రజలందరూ ఈ అవకాశాల్ని సద్వినిగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు పద్మావతి, ధనలక్ష్మి, మెహరాజ్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# కార్యకర్తల సమిష్టి కృషితోనే హ్యాట్రిక్ విజయం





## పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్
## ఉస్మానగర్ నుండి చిలుకూరు బాలాజీ దేవాలయం వరకు కౌన్సిలర్ చిట్టి ఉమేష్ పాదయాత్ర

రామచంద్రాపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమిష్టి కృషి మూలంగానే పటాన్చెరు నియోజకవర్గంలో గులాబీ జెండా మూడోసారి రెపరెపలాడిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే జిఎంఆర్ హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ వార్డు సభ్యులు చిట్టి ఉమేష్ ఉస్మాన్ నగర్ హనుమాన్ దేవాలయం నుండి చిలుకూరు బాలాజీ దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రను ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతం స్కాలర్ సంధ్యకు పీహెచ్డీ



## రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సి.సంధ్యను డాక్టరేట్

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సి.సంధ్యను డాక్టరేట్ వరించింది. 'పర్యావరణ, జీవసంబంధ అనువర్తనాల కోసం మెటల్, మెటల్ ఆక్సైడ్ సూక్ష్మ-సమ్మేళనాలు' అనే అంశంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట నాగేంద్ర కుమార్ పుట్టా శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. హెదరాబాద్ లోని సీఎస్ఐఆర్-ఐఐసీటీ చీఫ్ సెంటిస్ట్ (రిటైర్డ్) ప్రొఫెసర్ శ్రీధర్ బొజ్జ బాహ్య పరిశీలకుడిగా వ్యవహరించినట్టు తెలిపారు.సంధ్య తన సంచలనాత్మక సిద్ధాంత వ్యాసంలో, మొక్కల సారాలను ఉపయోగించి మెటల్, మెటల్ అక్సైడ్, మెటల్ ఫెర్రైట్ సూక్ష్మ-సమ్మేళనాలను సంశ్లేషణ చేయడంలో పర్యావరణ హిత రసాయన సూత్రాల వినూత్న అనువర్తనాలను అన్వేషించినట్టు పేర్కొన్నారు. ఈ అధ్యయనం పర్యావరణ, జీవసంబంధమైన రంగాలలో స్థిరమైన విధానాలు, వాటి అనువర్తనాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతోందన్నారు.వివిధ మొక్కల మూలాల నుంచి వానో సమ్మేళనాల ఆకుపచ్చ సంశ్లేషణను ప్రస్ఫుటం చేస్తుందని, వాటి ఎంపిక, సున్నితత్వం, బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తుందని తెలిపారు. ఈ బయోసింతసైజ్డ్ పదార్థాలు విషపదార్థాలను ఉ త్ప్రేరక, బయోమెడికల్ రంగాలలో బాగా ఉపయోగపడతాయని ఈ పరిశోధనలో తేలిందన్నారు.సంధ్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హెదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డీవీఏఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న: మై చారిటీ ఫౌండేషన్ చైర్మన్ యాదిరెడ్డి

సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ యువత నాయకులు, మై చారిటీ ఫౌండేషన్ చైర్మన్ యాదిరెడ్డి శనివారం కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జిన్నారంలో ఓటరు నమోదు పై ర్యాలీ

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో శనివారం ప్రత్యేక ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమం సందర్భంగా స్వీప్ యాక్టివిటీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి గుండా బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపెయిన్ డేలను శని, ఆదివారాల్లో కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి టీ .మాణిక్యం :ఈనెల 21వ తేదీన ఉదయం 9 గంటలకు సంగారెడ్డి లోని అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో పురుషుల కబడ్డీ జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షులు ముక్తార్ జానీ, ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ క్రీడాకారులు బరువు 85 కిలోల లోపు ఉండి తమ వెంట ఆధార్ కార్డు తీసుకుని ఉదయం 9 గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఆటల పోటీలు అనేది విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని పెంపొందిస్తాయని ఇలాంటి అనాగ్యాస్ అనారోగ్య సమస్యలు ఉండవని తెలిపారు.

# కంది, డి పి టి ఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు జయప్రదం చేయాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ టీ .మాణిక్యం :రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఫిబ్రవరి 11.12 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే టి పి టి ఎఫ్ ద్వితీయ రాష్ట్ర మహాసభలను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సి హెచ్ విజయభాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం కంది మండలంలోని చీరాల ఓడిఎఫ్ లోని ఉన్నత పాఠశాల లా ఆవరణలో పోస్టల్ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సోమశేఖర్, జనార్ధన్, సిద్దేశ్వర్, హెచ్ఎంలు వెంకట రాజయ్య, జయంతి వాణి తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభను చాటితేనే ఉద్యోగ అవకాశాలు




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ టి .మాణిక్యం :ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిభను చాటి వారికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని జిల్లా ఉపాధి అధికారి వందన పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు కాగా పదిమంది ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు. ప్రతిభ అనేది ఊరికే రాదు అని వారిలో ఉన్న నైపుణ్యత విజ్ఞానం పెంచుకోవాలని పోటీ ప్రపంచంలో పకడ్బందీగా చదువుతోపాటు నైపుణ్యాలను పెంచుకొని పోటీ ప్రపంచానికి యుద్ధముగా బయలుదేరి గెలవాలని పేర్కొన్నారు.

# బొక్క నరసింహారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన



## శంకర్పల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు బీర్ల సురేష్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు బీర్ల సురేష్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, లు కలిసి భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నాలుగవసారి ఎంపికైన బొక్క నర్సింహారెడ్డి ని హైదరాబాద్లోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బీర్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నాలుగోసారి ఎంపికైన హిందూ ధర్మ రక్షకుడు నిరంతరం పార్టీ కోసం పని చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్న జిల్లా రథసారథి పేదల పెన్నిధి ప్రియతమా నాయకులు బొక్క నర్సింహారెడ్డి ని ఎంపిక చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యాల పెంపుకు ప్రాధాన్యత ఇవ్వాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ టీ .మాణిక్యం :విద్యార్థినిలు ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యాలను పెంచుకోవాలని ఉన్నత విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ రాజేందర్ సింగ్ పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలకు సంబంధించిన పలు రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల్లో విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక అయ్యేలా శిక్షణలు ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యార్థినిలు చదువుతోపాటు పలు సంస్కృతి కార్యక్రమాలు జాతీయ స్థాయికి ఎదిగే పనులను ముందుండాలని ఆయన సూచించారు.

# ఉప్ప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఓబిసి డిపార్ట్మెంట్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ గడ్డమీది భరత్ గౌడ్





మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్ :ఉప్ప ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ప్రజాభవన్ లో శ్రీ భట్టి విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది అని తెలిపారు.. ఈ సందర్భంగా ఉప్ప ముఖ్యమంత్రివర్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో సహకరించాలని కోరడం జరిగిందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ సమీర్ ఖాన్,. రంగారెడ్డి డివిజన్ మైనారిటీ ప్రెసిడెంట్ జలీల్ ఖాన్.,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ టి. మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో ఓటర్ నమోదు కేంద్రాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం తనిఖీ చేశారు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు రోజులపాటు ప్రత్యేకంగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు ఏమైనా ఉంటే సవరించుకునేందుకు కూడా వీలుందని కలెక్టర్ పేర్కొన్నారు సవరణ జాబితా కూడా సిద్ధం చేయాలని అడవులందరినీ ఓటర్ జాబితాలో చేర్చాలని ఆమె కోరారు.

# కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

"మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్ అధ్వర్యంలో మైనారిటీ కాంగ్రెస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన లిటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి లిమరియు కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకులు జలీల్ ఖాన్.,అబ్దుల్ గఫార్,.సయ్యద్ షఫీ.,ఎండి కమారుద్దీన్.,ఎండి అజీమ్.,ఎండి నాసిర్,.ఎండి సల్మాన్.,సబా బేగమ్. తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మోటార్ వెహికల్ ఆక్ట్ 2024 ఎత్తివేయ్యాలి.



### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్.

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో కుత్బుల్లాపూర్ మండలం ఆటో యూనియన్ సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ అధ్యక్షత వహించగా యూసుఫ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం లారీ ట్రక్,ఆటో డ్రైవర్ల కు నష్టం కలిగించే మోటార్ వెహికల్ ఆక్ట్ 2023 ను తీసుకువచ్చి అనుకోకుండా ప్రమాదం జరిగినా మరణం సంభవిస్తే 10 లక్షలు, 7సంవత్సరాల జైల్ శిక్ష తీసుకురావడం అన్యాయమని ఎవ్వరూ కూడా కావాలని ఆక్సిడెంట్ చేయరని కావున వెంటనే ఆ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కార్మికులు మరింత సంఘటితమై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత మహిళ రవాణా వల్ల ఇబ్బందులకు గురవుతున్న ఆటో డ్రైవర్ లకు ప్రత్యామ్నాయ ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉండి వారి సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని దానికి సీపీఐ గా సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, జిల్లా అధ్యక్షుడు స్వామి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా రాజకుమార్,కార్యదర్శిగా ఎల్లస్వామి, కోశాధికారి గా కుమార్,గోపి,గౌస్,కృష్ణ,జహంగీర్,పూర్ణచందర్, బాలచందర్ ఎన్నికయ్యారని తెలిప్యారు

# పేద విద్యార్థులకు దాతల చేయూత అభినందనీయం.

### చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భారత్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు దాతల చేయూత అభినందనీయమని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేనా బీమ్ భరత్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం లోని దొంతాన్ పల్లి గ్రామంలో మైనార్టీ నాయకుడు ఎం.డి అజీజ్ సొంత నిధులు వెచ్చించి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, యూనిఫామ్, నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్స్ లు, కరోనా కిట్స్ మరియు గ్రామ పారిశుద్ధ్య కార్మికులు మహిళలకు చీరలు పంపిణీ దొంతనపల్లి పాఠశాల ఆవరణలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామైనా బి భారత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భీమ్ భరత్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చిన మైనార్టీ నాయకుడు ఎండి అజీజ్ ను అభినందించారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఆరు గారెంటీ పథకాలలో భాగంగా ఇప్పటికే దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని త్వరలో అర్హులైన వారిని గుర్తించి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుపేదలకు త్వరలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం తదితర పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందులో భాగంగా ప్రతి గ్రామానికి అవసరమైన పనులను గుర్తిస్తే నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మైనార్టీ నాయకుడు దాత ఎండి అజీజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇక మండలంలోని సుమారు 10 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కరోనా కిట్టు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంతనపల్లి గ్రామ సర్పంచ్ అశ్విని, పీసీసీ కార్యవర్గ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, శంకరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, శంకర్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై ప్రకాష్, మైనార్టీ నాయకుడు శంకరపల్లి మాజీ ఎంపీటీసీ ఎజాస్, గోపులారం ఉపసర్పంచ్ భీమేష్ యాదవ్, నాయకులు శేరి అనంతరెడ్డి, కాశెట్టి మోహన్, బద్దం కృష్ణారెడ్డి, శ్రీధర్ గౌడ్ మండల మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ మహబూబ్ హుస్సేన్, మోకిలా నయీమ్, నసీరుద్దీన్, వీరారెడ్డి, అశోక్ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ సాదుల ఆధ్వర్యంలో శివ్వంపేట, పాంబండ గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర.



శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ జిల్లా వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శివ్వంపేట మండలంలో ని పాంబండ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండల ఇంచార్జ్ అశోక్ సాదుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దొంతి శాఖ మేనేజర్ కిరణ్ కుమార్, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకాలకు మండలంలోని ప్రతి గ్రామ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం ద్వారా గ్రామాలలోని ప్రజలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించిందని, రైతుల సంక్షేమానికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు చేయూతనిస్తున్నారని మరియు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేద ప్రజలందరికీ ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే వైద్యాధికారులు శైలేంధర్, లక్ష్మి , ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కూడా అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ అధికారులు మౌనిక, అగ్రిగోన్ ద్వారా రైతులు ఎలా పిచికారి చేయాలో తెలియజేశారు. మరియు పశువుల వైద్యులు రమాదేవి, గోపాల్ , పశువులకు టీకాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాంబండ గ్రామ సర్పంచ్ తలారి శివులు, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, బిజెపి నాయకులు దుబ్బ శేఖర్, ప్రజా ప్రతినిధులు, నాగరాజు, ప్రభు, వీరేష్, నర్సింలు, భాస్కర్, దుబ్బ నర్సింలు ఆంజనేయులు, లక్ష్మణ్, శ్రీకాంత్, కృష్ణ, భారత్ గ్యాస్ ఏజెన్సీ హరికృష్ణ , సంకల్ప యాత్ర ప్రముఖులు నారాయణ, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, సిఏ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ షాపులో దొంగల హాల్ చల్ 7లక్షల 10 వేలు చోరీ



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలో దొంగల హాల్ చల్, వివరాలు తూప్రాన్ పట్టణానికి చెందిన మామిండ్ల శ్రీకాంత్ కు చెందిన నటరాజ్ స్టీల్ సిమెంట్ షాప్ లో రెండు రోజుల నుంచి షాప్ లో వచ్చిన 7 లక్షల 10 వేలు డబ్బులను ఆఫీస్ రూం లోకి లాకర్ లో దాచి పెట్టడు ,రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి షాప్ ను మూసి వేసి వెళ్ళాడు, ఉదయం వచ్చి షాప్ తెరిచిన శ్రీకాంత్ కు పైన రేకులు పగలకొట్టి పై నుంచి పల్ సీలింగ్ తొలగించి ఆఫీస్ రూం దాచిన 7లక్షల 10 వేల రూపాయలు కనిపించకపోవడంతో షాప్ లో చోరి జరిగిందని గ్రహించిన శ్రీకాంత్ వెంటనే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు, సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం, జాగిరాలతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,షాప్ లో ఉన్న సీసీ కెమెరాల రికార్డు అయ్యే డి.వి ఆర్ ను సైతం ఎత్తుకెళ్లిన దొంగలు





# పుట్టినా రోజూ వేడుకల్లో పాల్గొన్నా నాగారం కాంగ్రెస్ అధ్యాక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి.


కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ,బేగంపేట్ ఐటిసి గ్రాండ్ కాకతీయ హెూటల్లో పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పర్సనల్ అసిస్టెంట్ కుమారుడు ఆరోను, కుమార్తె ఆరోహి మొదటి పుట్టినరోజు వేడుకల్లో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూప్పు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాగారం కాంగ్రెస్ యూత్ నాయకులూ పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్స్ పంపిణీ



కూసుమంచి, వాస్తవ తెలంగాణ : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన క్రికెట్స్ కిట్స్ ను శనివారం నర్సింహులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రికెట్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ క్రికెట్స్ కిట్స్ ను ఉపయోగించుకొని ప్రతీ రోజూ కొంత సమయం ఆటలకు కేటాయించి శరీరధారుడ్యం పెంపోందించుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# ముందు చూపు ముందు చూపుకు మచ్చుతునుగా పాలేరు మత్స్యశాఖ కేంద్రం



జనవరి 20 కూసుమంచి వాస్తవ తెలంగాణ:పాలేరు చేపల పరిశోధనా కేంద్రం నవీనీకరణ ఫైర్ బ్రాండ్ లీడర్ రేణుకా చౌదరి గారి ముందు చూపుకు మచ్చు తునక 19 77 లో పాలేరు లో ప్రారంభించ బడిన చేపపిల్లల పరిశోధానా కేంద్రం నిధుల లేమి తో దీణావస్థకు చేరగా అప్పుడు కేంద్రమంత్రి గా ఉన్న శ్రీమతి రేణుకా చౌదరి గారు ఈ చేపల పరిశోధనా కేంద్ర నవీనెకరణకు 2006 లో %×జూ=% ద్వారా 19.12 లక్షలు మంజూరు చేపించి వెంటనే నవీనికరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకొని మళ్ళీ 2007 లో కేంద్ర ప్రభుత్వ సమస్త అయిన %=ఖవ్% ద్వారా రెండు విడతలు గా 50 లక్షలు మంజూరి చేయించి పాలేరు చేపల పరిశోధనా కేంద్రాన్ని పూర్తి గా నవీనికరించటానికి చర్యలు తీసుకున్నారు ఆనాడు శ్రీమతి రేణుకా చౌదరి గారు ముందు చూపుతో కాపాడుకున్న పాలేరు చేపల పరిశోధనా కేంద్రమే నేడు పీవీ నర్సింహా రావు మత్స్య పరిశోధనా సమస్తగా రూపంతరం చెందింది

# కూసుమంచి మాజీ సర్పంచి మున్యానాయక మృతి



కూసుమంచి వాస్తవ తెలంగాణ జనవరి 20 : మున్యా నాయక్ మృతి కూసుమంచి మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధర్మ తండాకు చెందిన జర్పుల మున్యా నాయక్ శనివారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మూన్య శనివారం మధ్యాహ్నం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో కన్ను ముశారు

# రెండు పడకల గదుల ఇండ్లను అర్హులకు పంచాలి



## సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

సూర్యాపేట టౌన్,జనవరి 20 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెండు పడకల గదుల ఇండ్ల కేటాయింపులో నిజమైన లబ్ధిదారులను కాకుండా ఇండ్లు ఉన్న వారికి ఇవ్వటం జరగాయని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో ఏవో సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డ్రా పద్ధతిలో చేపట్టిన రెండు పడకల ఇండ్లను గత సంవత్సరం అక్టోబర్లో డ్రా పద్ధతి ద్వారా లబ్ధిదారులను వార్డు కౌన్సిలర్ అనుకున్నాగా వారికి నచ్చిన వారిని ఎన్నుకోవడం జరిగిందనిఆయన అన్నారు. అలా కాకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం అధికారులను నియమించి రీ ఎంక్వయిరీ చేయించి అసలైన లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంపికైన లబ్ధిదారులకు పట్టాలు పంచారు గాని ఇప్పటివరకు వారికి గదులను కేటాయించడంలో జాప్యం జరిగిందని లబ్ధిదారులను గుర్తించి వారికి గదుల కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా పూర్తికాని రెండు పడకల గదుల ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, మురగండ్ల లక్ష్మయ్య, నిమ్మల ప్రభాకర్, రేగటి లింగయ్యలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన నవనాథపురం ప్రెస్ క్లబ్ కార్య వర్గం




**-అధ్యక్షులుగా నరేందర్ ,ఉపాధ్యక్షులుగా వినోద్ కుమార్**
**-ప్రధాన కార్యదర్శి గా మహేష్,కోశాధికారిగా మహిపాల్**
**- ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రాజేందర్,జాయింట్ సెక్రటరీ గా సూరి బాబు, ఈ సి మెంబర్ గా దినేష్ ఎన్నిక**

ఆర్మూర్ జనవరి 20 వాస్తవ తెలంగాణ న్యూస్:ఆర్మూర్ మండల నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మంచిర్యాల నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఉపాధ్యక్షులు పార్థం సంజీవ్ ప్రకటించారు. శనివారం పట్టణంలోని ఆర్మూర్ ప్రెస్ క్లబ్, భవనంలో విలేకరుల సమావేశం సర్వసభ్య సమావేశం నిర్వహించారు .అధ్యక్షులుగా మంచిర్యాల నరేందర్, ఉపాధ్యక్షులుగా ముద్రకోల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేష్, సంయుక్త కార్యదర్శిగా సూరిబాబు, కోశాధికారిగా గోజుర్ మహిపాల్, కార్యనిర్వాహక కార్యదర్శిగా రాజేందర్ మరియు కార్యవర్గ సభ్యుడుగా దినేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షుడు పార్థం సంజీవ్ విన్సెంట్ షికారి శ్రీనివాస్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మంచిర్యాల నరేందర్ మాట్లాడుతూ విలేకర్ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తనను రెండవసారి ఏకగ్రీవంగా నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికచేసినందుకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు విలేకరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# రాముడి పేరుతో రాజకీయం చేస్తూ కుల మతాలను పెంచి పోషిస్తున్న మోడీ.




**- కొత్తపల్లి శివకుమార్ సిపిఐ( ఎం.ఎల్) ప్రజపంథా జిల్లా కార్యదర్శి**

సూర్యాపేట టౌన్,జనవరి 20 (వాస్తవ తెలంగాణ న్యూస్) : దేశంలో రాముడు పేరుతోటి రాజకీయం చేస్తూ హిందూ మతాన్ని ప్రోత్సహిస్తూ,ఇతర మతాల పట్ల విద్వేషాన్ని కనబరుస్తూ, దేశ ఐక్యతను సమానత్వాన్ని సౌభ్రతత్వాన్ని మోడీ దెబ్బతీస్తున్నాడనీ సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రధానమంత్రి అయ్యాక ఎన్నికలు వచ్చే ముందు ఏదో ఒక విధంగా మతం పేరుతో, దేశభక్తి పేరుతోటి ప్రజల్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటూ ప్రభుత్వ ఏర్పాటుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తాడని అన్నారు. ఒకసారి చైనా పేరుతోటి మరొకసారి పాకిస్తాన్, కలికిస్తాను పేరుతోటి వివిధ రూపాల్లో,వివిధ పేర్లతోటి ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన దేశభక్తి పేరుతోటి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి, ప్రజల్ని అభద్రత వైపు నెట్టివేస్తూ దేశంలో మతోన్మాద రాజకీయాల్ని, పాసిజాన్ని పెంచి పోషిస్తూ నిజానిజాలను దాసి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు.అదేవిధంగా ఇప్పుడు ఎలక్షనలు వస్తున్న సందర్భంగా పూర్తికాని రాముడు గుడిలో రాముని విగ్రహాన్ని స్థాపించడం వచ్చేసారి ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పెట్టుకొని రాముడు పేరు తోటి నేడు దేశంలో రాజకీయం చేస్తున్నాడని అన్నారు. ప్రజలు పేదరికంతోటి అల్లాడుతుంటే పేదరికాన్ని నిర్మూలించకుండా ఫ్యాషన్ రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు విద్యా,వైద్యం అందించాల్సింది పోయి మతం పేరుతోటి మనుషుల మధ్య అంతరాలు సృష్టిస్తూ మరణ హోమం సృష్టిస్తున్నాడని అన్నారు. ఈ ప్రమాదాన్ని లౌకిక శక్తులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజలు అర్థం చేసుకుని మోడీ మతోన్మాదానికి, పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ,పార్టీ నాయకులు సయ్యద్, వీరబోయిన రమేష్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు రేణుక, చిత్తలూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన హామీల అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షత పై రాష్ట్ర సదస్సు




వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):-రాష్ట్ర విభజన హామీల అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షత పై రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని తెలంగాణ జన సమితి పిలుపు 21-1-24 న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్లో రాష్ట్ర సదస్సు జరుగుతుందని తెలంగాణ బచావో కృష్ణ జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా తేల్చాలి ఉద్యోగుల విభజనను పూర్తిచేసి తెలంగాణ ఉద్యోగాలను వెనక్కి పంపాలి పెండింగ్లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థలను ఆశ్రమం విభజించాలి రాష్ట్రంలో ఆర్టికల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నీ కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలి అని కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలను సాధించుకోవాల్సి ఉందని వారు తెలియజేశారు. జేఏసీ ప్రాంగణంలో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బూరగామి ఆంజనేయులు ఏర్పుల దయాకర్ రవికుమార్ ముదిరాజ్ సంగమేశ్వర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రద్దీ బస్సులో దొంగల చేతివాటం 9000 దొంగలు స్వాహా చేశారు




జనవరి 20 ఖమ్మం వాస్తవ తెలంగాణ న్యూస్ : రద్దీ బస్సులో దొంగల చేతివాటం,కండక్టర్ బ్యాగులో చోరి, మణుగూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు ఖమ్మం నుంచి పాల్వంచ వెళుతుండగా టికెట్లు కొడుతున్న సమయంలో బాగా రద్దీ ఉంది.అదే సమయంలో కండక్టర్ బ్యాగులో ఉన్న రూ.9 వేలను ఎవరో మాయం చేశారు.ఈ విషయాన్ని గమనించిన బాధిత కండక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఆ సమయంలో బస్సులో 90 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

# ఆల్ ఫోర్స్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి



**-తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవిపి)**

ఆర్మూర్ జనవరి 20, వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కార్యాలయం ముందు తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ మరియు నగర అధ్యక్షుడు అఖిల్ అధ్వర్యంలో ఆందోళనకు దిగారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని ముబారక్ నగర్ లో గల ఓ ప్రైవేట్ భవనం చూపించి ఇదే ఆల్ ఫోర్స్ కాలేజ్ అని చెప్పి విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్లు చేస్తున్నారు ఈ ఆల్ ఫోర్స్ టెక్నో కాలేజ్ కరీంనగర్ కేంద్రంగా ప్రారంభమైంది గత మూడు సంవత్సరాల క్రితం రెసిడెన్షియల్ గర్ల్స్ హాస్టల్లో ఒక మహిళ విద్యార్థినీ కిరోసిన్ పోసుకొని నిప్పట్టించుకొని ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది అదేవిధంగా పిటి సార్ కూడా చనిపోవడం జరిగింది అలాంటి కార్పొరేట్ ఆల్ ఫోర్స్ టెక్నో కాలేజ్ని నిజామాబాద్ నగరానికి ఎట్టి పరిస్థితుల్లో రాణియం అనీ డిఐఈ ఓ హస్తంతో ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను మభ్యపెడుతూ అడ్మిషన్లు చేయడం జరిగింది వెంటనే ఫ్లెక్సీలు అన్ని తొలగించి మీడియా ముఖంగా డిఐఈ ఓ ఆ కాలేజీకి ఎటువంటి అనుమతులు లేవని వాటిలో అడ్మిషన్ తీసుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాం ఆల్ ఫోర్స్ టెక్నో కాలేజ్ నగరంలోకి వచ్చినట్టయితే డిఐఈ ఓ గారిని సస్పెండ్ చేసే వరకు మా ఉద్యమం ఆపము అదేవిధంగా కాలేజ్ పై బౌతిక దాడులకి దిగుతాం హెచ్చరిస్తున్నాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మహేష్ వినయ్ సర్వేశ్ వినీత్ తదితరులు పాల్గొన్నారు

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850